నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | మే 15, 2024 | www.navatelangana.com

ఓటు హక్కును ఉపయోగించుకున్న వృద్ధురాలు రాములమ్మ

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాజ్యాంగం ఇచ్చిన తన ఓటు హక్కును ఉపయోగిం చుకున్న శతాధిక వృద్ధురాలు రాములమ్మ బుక్కాపురం గ్రామం అలంపూర్ మండలం యువతకు ఆదర్శంగా నిలిచింది. ఓటు యొక్క విలు వను తెలుసుకున్నది. బ్రిటీష్ కాలంలో పుట్టి పెరిగిన ఆమె స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రతి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న ధన్యురాలు.



ఘనంగా భగీరథ మహర్షి జయంతి


నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలనుఘనంగా నిర్వహించారు. మంగళవారం మహబూబ్ నగర్ పద్మావతి కాలనీ లోని గ్రీన్ బెల్ట్ వద్ద నిర్వహించిన భగీరథ మహర్షి జయంతి వేడుకలు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు అధికారికంగా చేయాలనీ అడిగిన గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని మాజీ మంత్రి ఆరోపించారు.మహబూబ్ నగర్ లో భగీరథ మహర్షి పెద్ద విగ్రహం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఇదే ప్రాంతంలో వివిధ సామాజిక వర్గాల ఆత్మగౌరవ భవనాలు.. విగ్రహాల ఏర్పాటును కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిఆర్ఎస్ ముఖ్య నాయకులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చెంచుల రామగిరి

- రెవెన్యూల్యాండా..? ఫారెస్టా..?
- రామగిరి డెసర్ట్ విలేజ్
- రిజర్వాయర్ అక్కడ ఏర్పాటు చేస్తే సరి
- చెంచులమే రామగిరికి పోతాం
- గ్రామ ఆనవాళ్లే నేటికీ సాక్ష్యం



నవతెలంగాణ -బల్మూరు

బల్మూరు మండలంలోని అటవీ ప్రాంతంలో ఉన్న రామగిరి గ్రామాన్ని నివాసయోగ్యం కాదంటూ చెంచులను తరలించి ప్రస్తుతం ఉన్న చెంచుగూడెం అనే గ్రామానికి చేర్చారు. అప్పట్లో చెంచులకు గృహవసతి ఏర్పాటు చేసి రెండు ఎకరాల చొప్పున వ్యవసాయ భూములను కూడా అందజేశారని ప్రస్తుతం ఉన్న చెంచులు తెలియజేశారు. అక్కడ ఉన్న చెంచులను ఎందుకు తరలించారు మాకు తెలియదు కానీ మా తాత ముత్తాతలు అక్కడే ఉండేవారని మా పెద్దలు చెప్తున్నారు అని అంటున్నారు. నేటికీ అక్కడికి వెళ్లే మా ఇష్ట దైవమైన లింగమయ్యలను కొలుచుకుంటూ వస్తామని తెలుపుతున్నారు. గత 60 సంవత్సరాల క్రితం చెంచుగూడెం గ్రామానికి వచ్చామని ప్రస్తుతం మా చెంచుల జనాభా పెరిగిందని వ్యవసాయ భూములు సరిపోవడం లేదని వలసలు పోతున్నామని వాపోతున్నారు.

రామగిరి అనే ప్రాంతం రెవెన్యూ కు సంబంధించిన భూమి అయితే అక్కడ దాదాపుగా వందల ఎకరాల వరకు భూమి ఉంటుందని.. ఉమామహేశ్వర రిజర్వాయర్ ప్రాజెక్టు అక్కడ నిర్మించినట్లయితే, బల్మూరు , అనంతవరం , మైలారం గ్రామ రైతులకు భూములు కోల్పోకుండా మేలు జరుగుతుందని ఆయా గ్రామాల ప్రజలు రైతులు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయమై భూములు కోల్పోతున్న రైతులు తీవ్రంగా చర్చిస్తూ ప్రచారం చేస్తున్నారు.



రామగిరి ప్రాంతంలో రిజర్వాయర్ నిర్మిస్తారని చర్చ కూడా మండల వ్యాప్తంగా వినిపిస్తుండడంతో, మండలంలోని చెంచుగూడెం గ్రామ చెంచులు కూడా రిజర్వాయర్ వద్దు మా గ్రామంలో చెంచు కుటుంబాల సంఖ్య పెరిగిందని మేముసగానికి పైగా రామగిరి ప్రాంతానికి పోయి నివాసాలు ఏర్పరచు కుంటామని అంటున్నారు. రామగిరి ప్రాంతం రెవెన్యూ క సంబంధించినదా ఫారెస్ట్ పరిధిలో ఉందా అనే విషయం సంబంధిత అధికారులు తేల్చి చెప్ప వలసిన అవసరం ఉందని మండల ప్రజలు కోరుతున్నారు. రెవెన్యూపరమైన రామగిరి ప్రాంతం మా చెంచులకు సంబంధించినదని అక్కడ నేటికి మా దేవాలయాలు ఇండ్ల స్థలాలు బావులు ఇప్పటికీ ఆనవాళ్లుగా ఉన్నాయని చెంచులు తెలియజేస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ రిజర్వాయర్ నిర్మాణం చేపడతారని చేపట్టాలని అభిప్రాయాలు వ్యక్తం అవుతుండడంతో చెంచులు కూడా రిజర్వాయర్ వద్దు మా రామగిరి గ్రామానికి మేము పోతామంటూ మరో వాదన వినిపిస్తుంది. సంబంధిత ప్రభుత్వం అధికారుల స్పందన ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.

అటవీ సమీప గ్రామాల రైతులు వ్యవసాయ పంటలకు అనుకూలంగా చెట్టు పుట్టలను సదును చేసుకొని పంటలు పండిస్తారు. అడవి జంతువుల బారిన పడకుండా పొలాలకు దగ్గరగా నివాసాలు ఏర్పరచుకుంటారు. కుటుంబాలుగా.. గుంపులుగా .. గుడాలుగా.. గ్రామాలుగా ఏర్పడిపోతారు అనడానికి నిదర్శనమే మండల పరిధిలోని రామగిరి గ్రామం. ఇక్కడ గత 120 సంవత్సరాల క్రితం తమ వారసులు ఇక్కడే ఉండేవారని చెంచుగూడెం చెంచులు నేటికి చెప్పుకుంటున్నారు. అప్పట్లో ప్రభుత్వం అధికారులు గ్రామ ప్రజల కనీస అవసరాలు అయినా రోడ్డు సౌకర్యం ఆరోగ్య వసతులు విద్య కల్పనలు వంటి మౌలిక వసతులు కల్పించక రామగిరి గ్రామం నివాసయోగ్యం కాదని డెసర్ట్ విలేజ్ గా ప్రకటించి అప్పటి ప్రభుత్వం తమ అసమర్ధతను చాటుకున్నదని చెప్పవచ్చు. ప్రస్తుతం రామగిరి అనే ప్రాంతం పూర్తిగా ఫారెస్ట్ అధికారుల ఆధీనంలో ఉండడం పట్ల రామగిరి అనే ప్రాంతం రెవెన్యూ ల్యాండా లేక ఫారెస్టు ల్యాండా అంటూ పరిసర గ్రామాల ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నా వైనంపై నవతెలంగాణ కథనం .



ప్రజలందరికీ నా కృతజ్ఞతలు

- చల్లా వంశీచంద్ రెడ్డి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గంలో స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్న ప్రజలందరికీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా తమ అమూల్యమైన సమయాన్ని పాలమూరు ప్రాంతానికి కేటా యించి ప్రచార సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రుల, శాసనసభ సభ్యులతో పాటు గత కొన్ని నెలలుగా శక్తివంచన లేకుండా కాంగ్రెస్ పార్టీ విజయతీరాల వైపు నడిపించడానికి ఎత్తిన జెండాను దించ కుండా అహర్నిశలు కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ పార్టీనాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అయన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎప్పట కప్పుడు పోలింగ్ కేంద్రాల్లో పర్యవేక్షించి పోలింగ్ కార్యక్రమాన్ని శాంతి యుతంగా జరిగేలా చర్యలు చేపట్టిన ఉన్నతాధికారులకు, అధికారులకు, పోలీస్ యంత్రాంగానికి అయన అభినందనలు తెలిపారు.

ఘనంగా పిడమర్తి రవి కి జన్మదిన వేడుకలు



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర సాధకులు, విద్యార్థి ఉద్యమాల యుద్ధ వీరుడు ఉన్నత విద్యావంతుడు డా పిడమర్తి రవి కి పుట్టినరోజు వేడుకలను మంగళవారం జిల్లా కేంద్రం జిల్లా జనరల్ హాస్పిటల్ లో మాదిగ జేసీ అధ్వర్యంలో పండ్లు పంపిణీ శి ఘనంగా నిర్వహించారు. మాదిగ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బొర్రా సురేష్ అధ్యక్షతన ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థి ఉద్యమ యుద్ధనౌక,మాదిగల గొంతుక,తెలంగాణ రాష్ట్ర సాధకులు,మాదిగ తెలంగాణ ,రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి రవి జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిలుగా మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మెట్టు యదన్న విచ్చేసి పండ్లు పంచారు.పిడమర్తి.రవి అన్న ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. అదేవిధంగా అనేక ఉన్నత పదవులు అధిరోహిం చాలని మెట్టు యదన్న కోరారు. ఈ పుట్టినరోజు కార్యక్రమంలో మాదిగ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బొర్రా సురేష్ ,ఉమ్మడి జిల్లా ఉపాధ్యకులు రామ లింగం మాదిగ జేఏసీ జిల్లా నాయకులు కొత్త పల్లి కృష్ణ కుమార్ ,అరున్ కుమార్ వెంకట్ రాములు పూలిజలా విజయ్ బుద్దారం శాంత్తయ్య మచ్చనపల్లి నర్సింహా ,చిన్నకేశవులు, నరేందర్ ,కొమ్ము విజయ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ కుటుంబానికి ఎక్స్‌షియా ఇప్పించిన సంఘం నాయకులు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఉమ్మడి జిల్లాలోని గద్వాల లో మెడికల్ అండ్ హెల్త్ లో డ్రైవర్గా పనిచేస్తున్న సూర్య ప్రకాష్. 2020 సంవత్సరంలో ఆ కారణంగా మరణించారు. డ్రైవర్‌కు రావాల్సిన బెనిఫిట్స్ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అధ్వర్యంలో కమిషనర్ తో మాట్లాడి చర్చించి ఎక్స్‌గ్రేసియా ఇప్పించారు. మంగళవారం ఆమె కుటుంబ సభ్యులకు అందించారు.సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆయనకు రావాల్సిన పిఎఫ్,ఏరియర్స్ డబ్బులు 5, లక్షల78 వేల రూపాయలు ఆయన భార్య లక్ష్మి కలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పెన్షన్ ఏరియాస్ నష్టపరిహారం ఇప్పించినట్లు నాయకులు తెలిపారు. డబ్బులు తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు భూపాల్ రాష్ట్ర కార్యదర్శి విజయవర్ధన్, రాష్ట ఉపధ్యక్షుడు సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ ,సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, కె రమేష్, రజాక్, శేఖర్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వరద గాలన్న తదితరుల సమక్షంలో ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం ఇప్పించారు.లక్ష్మికళ యూనియన్ రాష్ట్ర బిల్డింగ్ నిర్మాణానికి 50వేల రూపా యలు విరాళంగా లక్ష్మికళ ఆమె కుమారుడు పవన్ కళ్యాణ్‌లకు అందజేశారు.

ఓటింగ్‌లో పాల్గొన్న ప్రజలందరికీ ధన్యవాదాలు

- బీజేపీజాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఓటింగ్ లో పాల్గొన్న మహబూబ్ నగర్ ప్రజలందరికీ బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణమ్మ ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూనిన్న జరిగిన ఎన్నికల్లో గత ఎన్నికల కంటే ఓటింగ్ పర్సంటేజీ పెరిగిందని తెలిపారు.ఉదయం 7 గంటల నుంచి ఎలక్షన్ బూతుల దగ్గర ప్రజలు బారులు తీరి ఓట్లు వేయడం మా విజయానికి శుభాసూత్రమన్నారు.నా విజయం కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానని తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ కంటే ముందు నుంచే నా వెంట నిలిచిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు ఆమె తెలిపారు.గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ నరేంద్ర మోడీకి ఓటు వేశారని,నా విజయానికి ఎంతో తోడ్పాటు ప్రజలందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 8సార్లు పాలమూరు పర్యటన చేసిన లాభం చేకూరాలేదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ ఆర్డీఓ పై చర్యతీసుకోవాలి : టీఎస్ యూటీఎఫ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ఎలక్షన్ డ్యూటీలో పాల్గొన్న ఉపాధ్యాయులపై లాఠీచార్జి చేయించిన నారాయణఖేడ్ ఆర్‌డిఓ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీఎస్ యుటిఎఫ్ మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, రవికుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. డిఎ,టిఎ చెల్లించమని అడిగిన ఉపాధ్యాయులపై పోలీసులచే బలప్రయోగం చేయించిన అధికారులపై చర్య తీసుకో వాలని కోరారు.ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీ చార్జి చేయించడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) తీవ్రంగా ఖండిస్తున్నది. ఆర్డీఓ మరియు పోలీసులపై చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఒకే రకమైన రెమ్యూనరేషన్ ఇవ్వాలని, పిఓ, ఎపిఓ లకు రోజుకు రూ 600, ఒపిఓ లకు రూ 400 రాష్ట్ర ప్రభుత్వం జిఓ నెం. 61 ని ఈ నెల 11 న విడుదల చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారమే ఒకే పార్లమెంట్ నియోజకవర్గంలో రెమ్యూనరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి లక్ష్మారెడ్డి, ఇతర ఉపాధ్యాయులపై ఆర్డీఓ ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేసి ఉపాధ్యాయులను గాయపరిచారు.ప్రశ్నించిన ఉపాధ్యాయులపై నిబంధనలను పాటించకుండా దౌర్జన్యం చేసిన ఆర్డీఓ మరియు పోలీసులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి :ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీ చార్జి చేయించడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ సందర్భంగా టిఎస్‌యూటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ డాక్టర్ యం.శ్రీధర్ శర్మ ప్రకటన విడుదల చేస్తూ పార్లమెంట్ ఎన్నికలు-2024 సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఒకే రకమైన రెమ్యూనరేషన్ ఇవ్వాలని, పిఓ, ఎపిఓ లకు రోజుకు రూ 600, ఒపిఓ లకు రూ 400 రాష్ట్ర ప్రభుత్వం జిఓ నెం. 61 ని ఈ నెల 11 న విడుదల చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారమే మెదక్ నియోజకవర్గం పరిధిలోని మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో పిఓ, ఎపిఓలకు రూ 3150 లు చెల్లించగా, నారాయణఖేడ్ లో 2400 మాత్రమే ఇచ్చారు.ఒకే పార్లమెంట్ నియోజకవర్గంలో రెమ్యూనరేషన్ చెల్లింపులో తేడా ఎందు కని ప్రశ్నించినందుకు టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి లక్ష్మారెడ్డి, ఇతర ఉపాధ్యాయులపై ఆర్డీఓ ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేసి ఉపాధ్యాయులను గాయపరిచారు. నిబంధనలను పాటించకుండా, ప్రశ్నించిన ఉపాధ్యాయులపై దౌర్జన్యం చేసిన ఆర్డీఓ , పోలీసులపై చర్య తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ డాక్టర్ యం.శ్రీధర్ శర్మ డిమాండ్ చేశారు. అదే విధంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో కూడా ఒక్కో అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో ఒక్కో రకంగా రెమ్యునరేషన్ చెల్లించారని, పాల్గొన్న ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికేట్ ఇవ్వటంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని మరియు కలెక్టర్‌కు ఎన్ని సార్లు ఆదేశించినప్పటికీ పోలింగ్ స్టేషన్ల పరిధిలో వసతుల కల్పనలో క్షేత్రస్థాయి అధికారులు నిర్లక్ష్యం కనబరిచారని మహిళా సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని వీటన్నింటి పైనా త్వరలోనే కలెక్టర్ గారికి విన్నవిస్తామని వారు తెలిపారు. ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కె.శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యుల ఎ.చిన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి జిల్లా కోశాధికారి జె.బాల్ రాజు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లు మరియు జిల్లా కార్యదర్శులు ఉన్నారు.

మిడ్జిల్ : ఉపాధ్యాయులపై లాటి చార్జి చేయించిన నారాయణఖేడ్ ఆర్ డిఓపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ నర్సింలు, మండల అధ్యక్షులు కార్యదర్శులు వెంకటయ్య రమేష్ లు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం టిఎడిఎ చెల్లించాలన్నందుకు ఎన్నికలలో పాల్గొన్న ఉపాధ్యాయులపై పోలీసుల బలప్రయోగం చేయడంపై తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బాధ్యులైన అధికారులపై చర్య తీసుకోవాలి ఇంకోసారి ఎన్నికల పాల్గొన్న అధికారుల పైన దాడులు చేస్తే సహించమని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీ చార్జి చేయించడం వెంటనే వారు ప్రశ్నించారు. ఆర్డీఓ మరియు పోలీసులపై చర్యలు తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఒకే రకమైన రెమ్యూనరేషన్ ఇవ్వాలన్నారు. రోజుకు రూ 600, రూ 400 రాష్ట్ర ప్రభుత్వం జిఓ నెం. 691 ని ఈ నెల 11 న విడుదల చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారమే మెదక్ నియోజక వర్గం పరిధిలోని మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్ నియోజక వర్గాల్లో ఉదయం రూ 3150 లు చెల్లించగా, నారాయణఖేడ్ లో 2400 మాత్రమే ఎందుకిస్తున్నారని ఆ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే పార్లమెంట్ నియోజకవర్గంలో రెమ్యూనరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి లక్ష్మారెడ్డి, ఇతర ఉపాధ్యాయులపై ఆర్డీఓ ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేసి ఉపాధ్యాయులను గాయపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలను పాటించ కుండా, ప్రశ్నించిన ఉపాధ్యాయులపై దౌర్జన్యం చేసిన ఆర్డీఓ మరియు పోలీసులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఓట్ల పండుగ అయిపోయింది పదండి పట్నానికి

- తిరుగు ప్రయాణమైన ప్రజలు



నవతెలంగాణ- బాలానగర్.

ఈనెల 13వ తేదీన జరిగిన పార్లమెంటు ఎన్నికలకు ఓట్లేయటానికి పట్నంలో నివసించే కూలీలు. వ్యాపారులు. ఆటో డ్రైవర్లు పలువురు తమ ఓటు హక్కు వినియోగించుకోవటానికి తమ తమ స్వస్థలకు వచ్చారు. ఆయా పార్టీల నాయకులు ఎవరూ కలిసింది లేదు ఎవరు ఏమిచ్చింది లేదు. రాను పోను కిరాయిలు దండగ అవటమే కాకుండా మూడు రోజులు పని వేస్టు అయినట్లు కొన్ని గ్రామాల ఓటర్లు తెలిపారు. కాంగ్రెస్.బీజేపీ.బీఆర్ఎస్ పార్టీలు మూడు పోటీపడ్డప్పటికీ ఒక కాంగ్రెస్ పార్టీ ఎంతో అంతో సహా సహకారాలు అందించినట్లు తెలిసింది.

సేవకుల జ్ఞానానంద్‌కు ఘన నివాళులు

- చైనా నుండి స్వగ్రామానికి చేరడానికి శవం రెండు నెలలు పట్టిన వైనం

నవతెలంగాణ- బాలానగర్

రాజాపూర్ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన సేవకుల జ్ఞానానంద్ 50 సంవత్సరాలు బతుకుదెరువు కోసం చైనా వెళ్లిన నానానంద్ మా శవం మాకు పంపాల్సిందిగా జడ్చర్ల ఎమ్మెల్యే విదేశాంగమంత్రికి లేఖ రాయడంతో చైనా నుంచి శవాన్ని స్వగ్రామానికి తెప్పించారు.మార్చి 17వ తేదీన చైనాలో మృతి చెందిన రాజాపూర్ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన సేవకుల జ్ఞానానంద్ భౌతిక కాయం మల్లేపల్లి గ్రామానికి మంగళవారం చేరుకోవడంతో...కుటుంబ సభ్యులు అంత్యక్రియల కోసం ఏర్పాట్లు చేశారు. అంత్యక్రియల సమాచారం తెలుసుకున్న డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్, రాజాపూర్ మాజీ సర్పంచ్ కొప్పెరి బచ్చిరెడ్డి, కుచ్చర్కల్ ఆనంద్ గౌడ్, గుమ్మడవెల్లి అచ్చయ్య, వనపర్తి సత్తయ్య తదితరులు మంగళవారం భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సేవకుల జ్ఞానానంద్ కుటుంబ సభ్యుల ను ఓదార్చి మనో ధైర్యాన్ని ఇచ్చారు.



ఫ్రాన్స్ దేశం నుండి వనపర్తి పట్టణవాసికి పిలుపు

ఫిలిం ఎడిటర్ గా ప్రతిభ చాటిన ఉప్పుగంటి రాఘవేంద్ర

నవతెలంగాణ వనపర్తి

ఫ్రాన్స్ దేశంలో జరుగుతున్న కిన్స్ ఫిలిం ఫెస్టివల్ లో పాల్గొనేందుకు వనపర్తి పట్టణ వాసికి అవకాశం దక్కింది. తాను ఎడిటింగ్ చేసిన ఇన్ రిట్రీట్ అనే ఒక గంట 15 నిమిషాలు కలిగిన చిత్రం ఫ్రాన్స్ దేశంలో జరగనున్న సినిమా ఫెస్టివల్ లో ప్రదర్శించడానికి వనపర్తి పట్టణానికి చెందిన ఉప్పుగంటి రాఘవేంద్ర మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ 2012 నుండి 2018 వరకు, పూణేలోని టెలివిజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా లో ఫిలిం ఎడిటింగ్ విభాగంలో పీజీ, డిప్లమా,పూర్తి చేశానని తెలిపారు. మల్లేశం, హౌస్ ఇస్ థాట్ ఫర్ మండే అనే చిత్రానికి ఎడిటింగ్ చేసే అవకాశం లభించిందన్నారు. ఈ రెండు చిత్రాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయని సంతోషం వ్యక్తం చేశారు, తాను వనపర్తి లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యానికేతన్ లో పాఠశాల విద్యనంత పూర్తి చేశానని సి.వి రామన్ ఇంటర్మీడియట్ పూర్తిచేసుకుని, మహబూబ్ నగర్ లో ఇంజనీరింగ్ లో సి ఎస్ ఈ తో తన చదువు పూర్తి చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఫ్రాన్స్ లో చిత్ర



ప్రదర్శన అవకాశం దక్కినందుకు తనుకు గర్వంగా ఉందని, తన తల్లిదండ్రులకు చదువు చెప్పిన గురువులకు, ఇదొక కీర్తి దాయకమని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వనపర్తి పట్టణవాసులు ఫిలిం ఎడిటింగ్ లో ఇతర దేశాలలోనూ వనపర్తి ఖ్యాతిని చాటించాలని మునుముందు మరెన్నో అవకాశాలతో తన ప్రతిభను అలరించాలని ఆనందం వ్యక్తం చేస్తూ ఉప్పుగంటి రాఘవేంద్రకు అభినందనలు తెలిపారు.

వృథాగా నీరు..



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని బస్టాండ్ రోడ్డులో పోలీస్ స్టేషన్ ఎదురుగా బస్టాండ్ ముందు గత కొన్ని రోజుల నుంచి మిషన్ భగీరథ ప్రధాన పైపులైను లీకేజీ అయినది. ఈ లీకేజీతో నీరు వృథాగా బస్టాండ్ లోనికి పోవడమే కాకుండా రోడ్డుపై మొత్తం బురద మయంగా మారుతోంది. వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతున్నదని, పైప్‌లైన్ లీకేజీని సరి చేయాలని వాహనదారులు, పట్టణవాసులు కోరుతున్నారు.

లీకేజీలను సరిచేస్తాం ..

ఆత్మకూరు పట్టణంలోని ప్రధాన రహదారిలో బస్టాండ్ దగ్గర గ ల మిషన్ భగీరథ ప్రధాన పైప్లైన్ లీకేజీని సరి చేసేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ నాగరాజు తెలిపారు.

క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేత



ఆత్మకూర్ : మండలంలోని పిన్నించర్ల గ్రామంలో క్రికెట్ క్రీడాకారులకు గ్రామానికి చెందిన కుమ్మరి శంకర్ తన సొంత డబ్బులతో క్రికెట్ కిట్టును క్రీడాకారులకు అందజేశారు. అదేవిధంగా గ్రామం నుంచి ప్రధాన రహదారి ప్రక్కన వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నీటి ట్యాంకును కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసికోల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. క్రీడలలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. అనం తరం క్రికెట్ క్రీడాకారులు, పలువురు శంకర్‌ను అభినందించి సన్మానించారు.

ఉపాధి పనులు పరిశీలన

వీపనగండ్ల : మండలంలోని గోవర్ధనగిరిలో కొత్తచెరువులో ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పూడిక తీత, ఒండ్రుమట్టి తరలింపు పనులను మంగళవారం ఏపీవో శేఖర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రత దృష్ట్యా ఉదయం 7గంటల లోపు పనులు ప్రారంభించి పదిన్నర గంటల్లోపు పూర్తి చేసుకోవాలని కూలీలకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల కొలతల ప్రకారం.. పనులు చేపట్టాలని సూచించారు. దాదాపు 400 మంది చెరువులో పనులు చేపట్టడం జరుగుతుందని, గ్రామంలోని గత మూడు చెరువుల్లో కూడా పనులు చేపట్టి కూలీలను గ్రూపులు వైజ్ గా పంపించాలని ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ ను ఆదేశించారు. 30 మంది కూలీలు కలిసి 18 ట్రిప్పుల మట్టిని తరలించాలని సూచించారు. అప్పుడే ప్రతికూలీకి రూ.260లకు పైగా వస్తాయని సూచించారు. పని ప్రదేశంలో నీడ కోసం టెంటు సౌకర్యం ఏర్పాటు చేసి, తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. పనులు చేయకుండా మాస్టర్లలో ఎవరైనా పేర్లు నమోదు చేస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ , కూలీలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యలో రాణించి ..
ఉచిత వైద్య సేవలు అందిస్తా : కె. శిరీష

- విద్యార్థినిని సన్మానించిన కళాశాల యాజమాన్యం



వనపర్తి : భవిష్యత్తులో వైద్య విద్యలో రాణించి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తానని కే. శిరీష అనే విద్యార్థిని ఆశాభావం వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం (MPHW-F) లో కే. శిరీష 461 మార్కులు సాధించి కళాశాలలో మొదటి స్థానంలో నిలిచింది. వనపర్తి మండలం ఖాసీంనగర్ గ్రామంలోని కందిరీగ తండాకు చెందిన కే. శిరీష పేద గిరిజన కుటుంబంలో జన్మించింది. పట్టుదల, లక్ష్యంతో చదువుకొని కళాశాలలో మొదటి ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏ. ప్రభు లింగం, కరస్పాండెంట్ ఎండీ. చాంద్ పాషా, యాజమాన్య సభ్యులు రామ్ రెడ్డిలు విద్యార్థినిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువుకు పేదరికం అడ్డురాదని కృషి, పట్టుదల ఉంటే ఏరంగంలోనైనా రాణించవచ్చన్నారు. భవిష్యత్తులో ఎంచుకున్న రంగంలో విజయం సాధించి అందరికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. మంచి మార్కులు సాధించేందుకు సహకరించిన కళాశాల యాజమాన్యం సభ్యులకు విద్యార్థిని శిరీష ధన్యవాదాలు తెలిపారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి : టీఎస్ యూటీఎఫ్

అమరచింత: పార్లమెంటు ఎన్నికల్లో విధుల్లో పాల్గొన్న ఉద్యోగులపై లాఠీఛార్జి చేయించిన నారాయణఖేడ్ ఆర్డీఓపై చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ అమరచింత మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్. డీ. అగ్రిప్ప, ఎన్. రాములు మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధన ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందులకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీఛార్జ్ చేయించడాని వారు తీవ్రంగా ఖండించారు. ఉపాధ్యాయులపై లాటి ఛార్జ్ చేయించిన ఆర్డీఓ, పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఒకే రకమైన రెమ్యూనరేషన్ ఇవ్వాలని, పీ ఓ, ఏపీఓలకు రోజుకు రూ.600, ఏపీఓలకు రోజుకు రూ.400 రాస ప్రభుత్వం జీవో నెంబర్ 691ను ఈనెల 11న విడుదల చేసింది. ఆ ఉత్తర్వులు ప్రకారమే..మెదక్ నియోజకవర్గం ధిలోని మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాలలో పీ ఓ, ఏపీఓలకు రూ.3150లు చెల్లించగా, నారాయణఖేడ్ లో రూ.2400 మాత్రమే ఇస్తున్నారని, అడిగినందుకే ఆ ఉపాధ్యాయులపై ఈ లాఠీచార్జి చేయించడం సరి కాదని ఖండించారు. ఉపాధ్యాయులపై లాఠీచార్జి చేయించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పకృతి వనంలో చెలరేగిన మంటలు



వీపనగండ్ల : మండల పరిధిలోని కల్వరాల గ్రామంలోని పకృతి వనంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి వివిధ రకాల చెట్లు , పూల మొక్కలు, పైపులు పూర్తిగా కాలిపోయాయి. గ్రామస్తులు అందుబాటులో ఉన్న వారు వెళ్లి మంటలు ఆర్పి ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. అయినా పార్క్‌లోని చెట్లు పూర్తిగా కాలిపోయాయని గ్రామస్తులు పేర్కొన్నారు.

కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులు

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలో గత కొన్ని రోజుల క్రితం అసెంబ్లీ ఎన్నికల తర్వాత రోడ్డు నిర్మాణపనులు ఒకవైపు రోడ్డు నిర్మించి , మరోవైపు నిర్మాణం నిలుపుదలగా ఉన్నది. దీంతో చాలామంది వాహనదారులు ప్రయాణికులు ఇబ్బంది గురి కావడంతో రోడ్డు నిర్మాణాలకు పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గాంధీ చౌక్ నుంచి చెరువు కట్ట వరకు గత కొన్ని రోజుల నుంచి రోడ్డు నిర్మాణం వేగవంతంగా కొనసాగుతున్నవి. ఇట్టి నిర్మాణాన్ని వారంరోజుల్లో నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు నిర్మాణదారులు పేర్కొన్నారు.



ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను బలిపశువును చేశారు..

- బీజేపీ, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం
- అసెంబ్లీ ఎన్నికల ఫలితమే రిపీట్ కాబోతుంది
- కాంగ్రెస్ కార్యకర్తలు, సీపీఐ(ఎం), సీపీఐ సహకారం మరువలేం
- వనపర్తి ఎమ్మెల్యే తూడీ మెఘా రెడ్డి

వనపర్తి : పార్లమెంట్ ఎన్నికలకు జరిగిన పోరులో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను బీఆర్ఎస్ నాయకులు బలిపశువును చేశారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నంది హిల్స్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో నియంత పాలనను అంతం చేయడం కోసం సేవ్ వనపర్తి నినాదంతో ప్రజలను చైతన్యం చేశామన్నారు. పార్లమెంటు ఎన్నికల్లోను అదే స్ఫూర్తితో ప్రతి నాయకుడు కార్యకర్త కష్టపడి పని చేశారన్నారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఊహకందని తీర్పు ఇవ్వనున్నారని తెలిపారు. పార్టీని, మల్లు రవిని ఆదరించిన ఓటరు దేవుళ్ళందరికీ శిరసు వంచి పాదాభివందనాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు సీపీఐ(ఎం), సీపీఐ నాయకులు పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ సహకారం అందించి ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేశారని వారికి అభినందనలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను నేరుగా గుడ్ మార్నింగ్ వనపర్తి పేరుతో ప్రతి ఇంటిని కలవడం సంతోషంగా ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాల తర్వాత బీఆర్ఎస్ ఏజెంట్లు కనిపించకుండా పోయారని, దాని వెనుక కారణం ఏమిటని ప్రశ్నించారు. నియోజకవర్గంలో చేసిన అవినీతిని కాపాడుకోవడానికి బీజేపీతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారా.. లేదా ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందే చెప్పినట్లు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఫెవికాల్ బంధం ఉందనే విషయం తేటతెల్లం అయిందన్నారు. స్థానిక మాజీ నాయకులు కొందరు తనపై బురద జల్లి లోలోపల మురిసిపోవాలను కుంటున్నారని, అలాంటి వారి మైండ్ దొబ్బి కడుపులో కత్తెర్లు, నోట్లో చక్కర్లు పెట్టుకొని విషం కక్కుతున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన కొందరు నాయకులు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారానికి ఎందుకు రాలేదని ప్రశ్నిం చారు. పూర్తి కింది స్థాయి నుంచి వచ్చిన తనకు ఎవరితో ఎట్లా మాట్లా డాలో తెలుసని, కాంట్రాక్టర్ గా పనిచేసిన అనుభవంతో నియోజకవర్గంలో ఏ పనులు ఎంత నాణ్యతతో చేయాలో కూడా తెలుసు అన్నారు. ఇకనుంచి నియోజకవర్గ అభివృద్ధిపై పూర్తిగా సమయం కేటాయిస్తామని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని నిజమైన లబ్ధిదా రులకే వర్తింప చేస్తామన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసు కుంటానని, కాలుకు ముళ్ళుగుచ్చిన తాను దగ్గరుండి తీస్తానని భరోసా ఇచ్చారు. తాను గతంలో చెప్పిన విధంగా మొదటి నుంచి తన వెంట నమ్మకంగా ఉన్న వారికే అన్ని పదవులు



వరిస్తాయని, లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి తానే బీఫామ్ అందించి గెలిపించుకుంటానని అన్నారు. పూటకో మాట చెప్పే బ్యాచ్ తనకు తెలుసని, అలాంటివాళ్లు కుళకుంటూ ఉండాల్సిందే అన్నారు. అంతేకాకుండా జర్నలిస్టుల ప్లాట్ల తొలగింపు విషయంలో తన ప్రమేయం ఏమాత్రం లేదని, త్వరలో ఒక ప్రణాళిక బద్ధంగా రిపోర్ట్ తయారు చేసి అర్హత కలిగిన జర్నలిస్టులకు పక్కాగా ప్లాట్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ శంకర్ ప్రసాద్, వనపర్తి నియోజకవర్గం సమన్వ యకర్త లక్కాకుల సతీష్, పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గోపాల్పేట ఉమ్మడి మండల ఇంచార్జ్ సత్య శీలా రెడ్డి, గణపురం మండలం సాయిచరణ్ రెడ్డి, శ్రీరంగాపురం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి, వనపర్తి అసెంబ్లీ మైనార్టీ అబ్జర్వర్ రహీం, కౌన్సిలర్స్ చీర్ల సత్యం లక్ష్మీ, రవి యాదవ్ విభూతి నారాయణ, బాష నాయక్, జం పన్న, చంద్రకళ ఎల్‌ఐసి కృష్ణ, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కృష్ణ బాబు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెం కొండ, ఉమ్మల్ల రాములు, డాక్టర్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కృషికి, ప్రయత్నాన్నికి మారుపేరు భగీరథుడు

- భగీరథుడి జయంతి వేడుకల్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

నవ తెలంగాణ - వనపర్తి

కృషికి, ప్రయత్నాన్నికి భగీరథుడు మారు పేరు అని, సంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీలేదని, గంగను భువికి తెచ్చి నిరూపించారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం భగీరథ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నిరంజన్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానుభావుల కృషిని యువత ఆదర్శంగా తీసుకుని అద్భుతాలు సృష్టించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సగర సంఘం అధ్యక్షుడు తిరుపతయ్య, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్, మురళీ సాగర్, మంత్రికుంట శ్రీను, నాగేంద్రం, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.





పెబ్బేరు : ఒంటి కాలుపై కఠోరమైన తపస్సు చేసి పరమశివుని ఒప్పించి భూమండలంపై ఉన్న జీవకోటికి ప్రాణ ధారమైన పవిత్ర గంగను దివి నుంచి భువికి తీసుకువచ్చిన అపర భగీరథుడు. పెబ్బేరు పట్టణంలో తహసీల్దార్ ఆఫీస్ రోడ్డు లో ఉన్న భగీరథ విగ్రహం దగ్గర సగర(ఉప్పర) బంధువులు అందరూ భగీరథ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సాగర సంగం అధ్యక్షులు సత్యం సాగర్, పట్టణ సాగర సంగం అధ్యక్షులు గుంటి రాముడు వివిధ సంఘాల నాయకులు గోల్డ్ గోనెల బాలస్వామి, వడ్డే ఈశ్వర్, నరసింహ, శివ సాయి, సగర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేసిన.. నాయకులు,కార్యకర్తలకు ధన్యవాదాలు

- ఎమ్మెల్యే తుడీ మేఘారెడ్డి



వనపర్తి : నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం నెల రోజులుగా స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని అభ్యర్థిస్తూ ప్రచారం చేసిన, అహర్నిశలు శ్రమించి పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషిచేసిన వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పీసీసీ సభ్యులు, జిల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్లకు ఎమ్మెల్యే తోడి మేఘారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రచారాన్ని తీసుకెళ్లి భారీ మెజార్టీ సాధించేందుకు విశ్వ ప్రయత్నాలు చేసిన మున్సిపల్ కౌన్సిలర్స్, కో ఆప్షన్ నెంబర్స్, మాజీ కౌన్సిలర్స్, మున్సిపల్ పరిధిలోని వార్డుల అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, మాజీ మార్కెట్ చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో అధ్యక్షులు, సింగిల్ విండో డైరెక్టర్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ,మహిళ, వికలాంగుల, మత్స్యకార, సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు, సేవాదళ్, గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సీబీఎస్‌సీలో ఎం.వీ.రామన్ విద్యార్థుల ప్రభంజనం





ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలోని ఎం వీ రామన్ పాఠశాల విద్యార్థులు ఇటీవల విడుదల చేసిన సీబీఎస్‌సీ పదవ తరగతి ఫలితాలలో ఎన్.వీ.రామన్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాల విద్యార్థులలో ఎస్. శ్లోక ఉత్తమ ప్రతిభ కనపరిచి పాఠశాల, జిల్లా టాపర్గా 484/ 500 మార్కులు తెచ్చుకొని ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఎం శ్రీధర్ గౌడ్, ప్రిన్సిపల్ ఆన్సి మంగళవారం నవతెలంగాణ తో మాట్లాడుతూ.. పాఠశాలలో మొత్తం 132 విద్యార్థులు ఉండగా 100 శాతం ఉత్తీర్ణత సాధించి నట్లు వారు పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఐఐటి , నీట్ ఫౌండేషన్ కోర్సులపై ప్రత్యేక దృష్టి సారించ నున్నట్లు వారు పేర్కొన్నారు. అలాగే పాఠశాలలో ప్రతిభ సాధించిన విద్యార్థులు వాత్సల్య 473/500,పి.దీపిక 471/500, ఈ ధనుష్ చంద్ర 469 / 500 ,ఎన్ నిహారి 467/500 , వి. విజ్ఞ 464/500, కే. హరికృష్ణ 460/500, డి ప్రణయ్ రెడ్డి 462/500, జి సాయి ప్రణీత్ రెడ్డి 462/500 , టి దీపిక 461/500 ఉత్తీర్ణత సాధించినట్లు వారు పేర్కొన్నారు. ఈ విజయానికి సహకరించిన మా పాఠశాల ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులు ,తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థులకు అభినందనలు

- ఎం వీ రామన్ పాఠశాల యాజమాన్యం

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలో గల ఎంవి రామన్ పాఠశాలలో మంగళవారం సాయంత్రం సోమవారం విడుదలైన సీబీఎస్ఈ పదో తరగతి పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం చైర్మన్ శ్రీధర్ గౌడ్ ,ప్రిన్సిపాల్ ఆన్సి, విద్యార్థు లను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శాలువులతో సన్మానించారు.కార్యక్ర మంలో ప్రతిభ కన పరిచిన విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



పెబ్బేరు : ఉమ్మడి పేబ్బేరు మండలంలోని వైశాఖపూర్ కంబాల పర్ గ్రామాలలో మృతి చెందిన వారి బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. వైశాఖపూర్ కడుకుంట్ల బాలరాజునాయుడు, కంబాలాపూర్ కు చెందిన చింతకుంట రాముడు లు చనిపోయిన విషయాన్ని తెలుసుకొని ఇరువురి మృతదేహాలకు పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డితో పాటు పెబ్బేరు శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు వనం రాములు, వెంకటస్వామి, వైస ఎంపీపీ కోట్ల బాలచంద్రారెడ్డి, నాయకులు పెద్దింటి వెంకటేష్, గౌడ నాయక్ జగన్నాథం నాయుడు రాజ వర్ధన్ రెడ్డి పరమేష్ నాయి బక్కన్న నవీన్ రెడ్డి బాల్ రెడ్డి శాంతయ్య సుదర్శన్ వడ్డే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల తప్పిదం.. అందని రైతు బీమా

- ఆగం అయిపోయిన రైతుకుటుంబం
- కోర్టుకెక్కిన రైతు తల్లి

పెబ్బేరు : పెబ్బేరు మండల వ్యవసాయ అధికారుల తప్పిదంతో మరణించిన రైతుకు రైతు బీమా అందని సంఘటన పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో చోటుచేసుకుంది. ఉన్నతా ధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో క్షేత్రస్థాయిలో డాటా ఎంట్రీ లో తప్పులు జరగడంతో ఆ రైతు కుటుంబం ఐదు లక్షల బీమా ను కోల్పోయింది. వివరాల్లోకి వెళ్ళగా గుమ్మడం గ్రామానికి చెందిన పుల్లూరు నరోత్తం రెడ్డి (40) అనే రైతు అనారోగ్య కారణాలతో వైద్య చికిత్స పొందుతూ 29/10/2020 రోజున చనిపోయారు. చనిపోయిన రైతు పుల్లూరు నరోత్తం రెడ్డి కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బం దుల్లో ఉంది. రైతు యొక్క నామిని పుల్లూరు వసంతమ్మ (76) అనారోగ్యంతో మంచం పట్టి ఉంది. ఆమె మందులు ,ఆలనా, పాలన చూసి వారే కరువయ్యారు.కనీసం రైతుబిమాతోనైనా తన శేష జీవితాన్ని గడుపుదాం అనుకుంటే వ్యవసాయ అధికారుల తప్పిదం వల్ల నేటికి చనిపోయిన రైతు నామినీ పుల్లూరు వసంతమ్మకు బీమా రాకపోవడంతో అనేక ఆర్థిక కష్టనష్టాలకు ఆ కుటుంబం గురైంది. గతంలో పనిచేసిన ఏ ఈ ఓ డాటా ఎంట్రీ లో రైతు పుట్టిన తేదీని 01/07/1960 వేయడంతో ఇన్సూరెన్స్ వయస్సు పరిధి దాటి పోవడంతో





రెగ్యులర్గా ఇన్సూరెన్స్ పాలసీ రెన్యువల్ కాలేదు. కానీ అతని అసలు ఎస్ఎస్సి సర్టిఫికెట్ ప్రకారం 15/06/1980 వయసు 40 సంవత్సరాలు కూడా దాటలేదు. విషయంపై పలుమార్లు వ్యవ సాయ అధికారులను సంప్రదించినప్పటికీ, సరైన విధంగా స్పందించకపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు న్యాయ పోరాటం ప్రారంభించారు. తమకు జరిగిన అన్యాయంపై వినియోగదారుల ఫోరంలో కేసు వేయగా ఆర్గ్యుమెంట్స్ జరిగి కేసు తీర్పు దశలో ఉందని మృతుని సోదరి తెలిపారు.తక్కువ సమయంలో డాటా ఎంట్రీ చేయండని ఉన్నతాధికారుల ఆదేశించడంతో సరియైనటువంటి పరిశీలన లేకుండానే ఇన్సూరెన్స్ పాలసీలు జారీ అవుతున్నాయి. కనీసం పాలసీదారులకైనా బాండ్లు పంపిణీ చేస్తే అందులో తప్పులను వారు గుర్తించి సరిచేసుకునే అవకాశం ఉంటుంది. ఇటువంటి ఏర్పాట్లు లేకపోవడంతో ఇలాంటి పరిస్థితినీ రైతన్నలు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 నుండి 70 కేసులు ఉన్నాయని సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన రైతు బీమా ఆ రైతు కుటుం బానికి అందక పోవడం చాలా బాధాకరమన్నారు. అన్నదాతలు



అంటున్నారు.ఈ విషయంలో తప్పు ఎవరిది, బాధ్యత ఎవరు వహిస్తారు అని ,ఇటు వ్యవసాయ అధికారులు, అటు అన్నదాతలు కోర్టు తీర్పు కోసం వేచి చూస్తున్నారు. క్షేత్రస్థాయి లో ప్రతి రైతు బీమా ఉన్నటువంటి రైతుకు ప్రతి సంవత్సరము బీమా ప్రతిని అందిస్తే తప్పులు జరగకుండా రైతు స్థాయిలోనే పరిస్థితిని చక్కదిద్దే ఏర్పాట్లు చేయాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.



స్పోర్ట్స్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ - కందనూలు

యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో ది లక్ష్మీబాయి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిజిక్స్ ఎడ్యుకేషన్ గ్యాలియర్ వారు పీజీ డిప్లమా స్పోర్ట్స్ కోర్సు కోచింగ్, డిప్లమా స్పోర్ట్స్ కోర్సు కోచింగ్, ఇతర కోర్సుల్లో 2024-25 సంవత్సరమునకు గాను ప్రవేశ పరీక్షల కొరకు ఆన్‌లైన్ దరఖాస్తులను ఒక ప్రకటనలో ద్వారా తెలిపారు. ఇట్టి కోర్సు చేసిన వారు క్రీడా శిక్షకులుగా స్థిరపడడానికి అవకాశం ఉంటుందని, సీనియర్ క్రీడాకారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని జిల్లా యువజన, క్రీడల అధికారి వి.సీతారాం తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ 20-6-2024, ప్రవేశ పరీక్ష తేదీ 25-6-2024న నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు కావాల్సిన అర్హతలు ఫీజు వివరాలు కోర్సులు, ఇతర వివరాలకు WWW.lnipe.ed.in నందు సంప్రదించాలని ఆయన తెలిపారు.

మానవత్వం చాటుకున్న రక్షక భటులు



నవ తెలంగాణ - కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ మార్కెట్ యార్డులో నిన్న జరిగిన లోక్ సభ ఎన్నికలలో భాగంగా ఓటర్లు అమూల్యమైన ఓటును వేశారు. ఓటు వేసిన యంత్రాలను భద్రపరిచిన గోదాం దగ్గర వ్యవసాయ మార్కెట్‌లో అహర్నిశలు కష్టపడి పండించిన పంట అమ్ముకోవడానికి వచ్చిన రైతుకి ఎదురైన వర్షం తాకిడికి పండించిన పంట నేలపాలు కాకుండా రక్షక భటులు అనే పదానికి విలువైన అర్థం చూపిన రక్షక భటులు తమ వంతు కృషి చేసి రైతుకు సహకరించిన పోలీసులకు పలువురు సెల్యూట్ పోలీస్ అని అభినందించారు.

పూర్వ విద్యార్థికి ఆర్థిక సహాయం



నవ తెలంగాణ - తాడూరు

పదో తరగతి 2004 పూర్వ విద్యార్థులు కోరిక మేరకు ఎర్రోళ్ల రమేష్ తాడూరు గ్రామం, బ్రెయిన్ షాక్, పక్షపాతము, రావడం వల్ల బాల స్నేహితులందరూ కలిసి, రూ.50వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో లింగంపేట సుమన్, కర్ణాకర్, నరసింహ, రాజమౌళి, రాజ్ కుమార్, చెన్నయ్య, కళ్యాణ్, రవీందర్, ఈశ్వరమ్మ, తిరుపతమ్మ, చెన్నకేశవులు, రమేష్ పాల్గొన్నారు.

కష్టపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

- కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ



బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి గెలుపు కోసం గత రెండు నెలలుగా అలుపెరుగని పోరాటం చేస్తూ కష్టపడిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాదారం మాజీ సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఊరుకొండ మండల కేంద్రంలో ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు దీటుగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రేయనక పగలనక కష్టపడి కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేసిన తీరు అభినందనీయమని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు పార్టీ తరపున నేను అండగా నిలబడతానని ఆయన భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగానే దేశంలో కూడా అధికారంలోకి వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఘనంగా పిడమర్తి రవి జన్మదిన వేడుక



నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

తెలంగాణ మలిదశ విద్యార్థి ఉద్యమ రథసారథి రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ (మాజీ) రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పిడమర్తి రవి జన్మదినం సందర్భంగా కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. నాయకులు బీఎస్ఎఫ్ బోరెల్లి సురేష్, మాదిగ జేఏసీ నాగర్‌కర్నూల్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, రాజారామ్, ప్రకాష్, బాలపీరు, రాఘవేంద్ర, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మారడమాన్ దీన్నే గ్రామంలో కొత్తకోట మండలం మిరాశిపల్లి గ్రామానికి చెందిన మాయని రాముడు గద్వాల్ ఏరియాలో కూలీ పని చేస్తుండేవాడు నెల రోజుల క్రితం భార్యతో కలిసి అత్తగారి ఊరైన మారేడు మాన్ దిన్నే గ్రామానికి వచ్చి ఇక్కడే ఉంటూ కూలి పనులు చేసుకుంటు జీవనం గడుపుతుండేవారు కొన్ని రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో మనస్తాపానికి గురైన రాముడు ఆదివారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎంపీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ వెంటనే స్పందించి ఇంటికి వెళ్లి మృతుడి భార్యకు ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఆమె వెంట మాజీ సర్పంచ్ శ్రీధర్ రావు, ఎంపీటీసీ మంగమ్మ అమ్ము నాయక్, సింగిల్ విండో డైరెక్టర్లు బాలు నాయక్, చెటమోని బాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలిరెడ్డి, బోదస్ నిరంజన్, మేకల శంకరయ్య, సి.రాముడు, శేఖర్, శెవ్య నాయక్, శివుడు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

మానవత్వం చాటుకున్న చిన్న బాల్‌రాజు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మారేడు మాన్ దీన్నే గ్రామంలో ఫారెస్ట్ అడవిలోని ఎర్రగుంటలో మట్టి పని చేస్తున్న ఉపాధి కూలీలకు అదే గ్రామానికి చెందిన ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ప్రధాన అనుచరుడు బొల్గం చిన్న బాల్‌రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం తాగునీటిని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలం కావడంతో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల ఉపాధి కూలీలకు దాహార్తి తీర్చేందుకు తాను మానవత దృక్పథంతో ఉపాధి కూలీలకు తాగునీటిని అందించానని ఆయన తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున వడదెబ్బకు గురి అయ్యే అవకాశాలు ఉన్నాయని ఎండ తీవ్రత ఉండక ముందే పని ముగించుకొని వెళ్లాలని ఆయన ఉపాధి కూలీలకు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తమటం వెంకటస్వామి గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ బాలు నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ బాలయ్య, యాదవ్ సంఘం అధ్యక్షుడు శంకర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేటు దస్తగిరి, చెటమోని రాముడు, చెటమోని శివ, గోప్య నాయక్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

ఈవీఎం యంత్రాలు స్ట్రాంగ్ రూమ్‌లో భద్రం

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్

నవతెలంగాణ - కందనూలు

నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం (12) ఎస్సీ, లోక్ సభ స్థానానికి సోమవారం నిర్వహించిన ఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన ఈవీఎం మెషిన్లను నాగర్‌కర్నూల్ పట్టణంలోని నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డు స్ట్రాంగ్ రూమ్‌లో సీల్ వేసి భద్రపరిచినట్లు నాగర్‌కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. నాగర్‌కర్నూల్ లోక్ సభ స్థానానికి మే 13న నిర్వహించిన పోలింగ్‌కు సంబంధించిన ఈవీఎం యంత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రుచేశ్ జైవన్షి, సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్ వేసి భద్రపరిచామన్నారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లకు సీఆర్‌పీఎఫ్ పోలీస్ సిబ్బంది రౌండ్ ది క్లాక్ నిరంతర మూడంచల పటిష్ట భద్రత మధ్య





పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు. నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్, వనపర్తి, అలంపూర్, గద్వాల్ అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎం యంత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లను పలువురు అభ్యర్థుల సమక్షంలో సీల్ వేసి పటిష్ట భద్రతను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో సమావేశం నిర్వహించి పోలింగ్ ప్రక్రియపై స్క్రూటిని నిర్వహించారు. జర్నల్ అబ్జర్వర్ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పలు పోలింగ్ కేంద్రాల పీఓ డైరీ 17 సీ 17 ఫార్మెట్లను పరిశీలించి, ఓటర్ వివరాలను వెల్లడించారు. పార్లమెంట్ నియోజకవర్గంలో పోలింగ్ ప్రక్రియ జరిగిన విధానంపై అభ్యర్థులు సంతృప్తిని వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలో పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సహకరించిన అభ్యర్థులకు ప్రజలకు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, కే.సీతారామారావు, గద్వాల, వనపర్తి అదనపు కలెక్టర్లు, ఏఆర్ ఓలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.





ఘనంగా భగీరథ జయంతి వేడుకలు



నవతెలంగాణ - కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికుల భవనంలో, మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో ఘనంగా భగీరథ జయంతి వేడుకలో జరుపుకున్న సగర ఉప్పర కులస్తులు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, రాష్ట్ర సగర సంఘం ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సాగర్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మహేందర్ సాగర్ మంగళవారం దేశవ్యాప్తంగా భగీరథ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని తూడు



కుర్తిలో శ్రీ భగీరథ మహర్షి విగ్రహ ప్రతిష్ట చేసి ఐదు సంవత్సరాలలో పూర్తి చేసుకున్న సందర్భంలో ఐదవ వార్షికోత్సవంలో వేడుకలు మంగళవారం శ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా గ్రామ సగర ఉప్పర సంఘం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ భగీరథుడు ఎంతో కఠోరమైన దీక్షలు చేసి దివి నుండి భూమికి గంగను దింపి యావత్ భూమండలంపై నివసిస్తున్న జీవకోటి ప్రాణులకు దప్పిని తీర్చిన మహనీయుడు భగీరథుడని వారు సగర ఉప్పర కులస్తుడు అయినందుకు ఎంతో గర్వకారంగా ఉందని సగర కులస్తులు ఒకప్పుడు రాజులుగా రాజ్యాలను ఏలినప్పటికీ ఇప్పుడు వారు ప్రతి గ్రామంలో ఆర్థిక వనరులు కోల్పోయి చాలా బీద స్థితిలో ఉన్నారన్నారు. వారందరూ కూడా రాజకీయంగా ఆర్థికంగా విద్యా ఉద్యోగ పరంగా అన్ని రంగాల్లో ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సగర కులస్తులకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మంచి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాజకీయంగా ఎదిగే విధంగా తను ఎప్పుడు సగర కులస్తులకు తోడు పడతామన్నారు. అదేవిధంగా తూడుకుర్తిలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సగర కమ్యూనిటీ భవనాలు నిర్మించుటకు తమ వంతు సహకారాలు అందించి స్థల సేకరణ చేపిస్తానన్నారు. అదేవిధంగా నిర్మాణం కోసం ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందిస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం నాయకులు ఆవుల కట్టయ్య, గుంటి శ్రీనివాసులు, సెంచటి శ్రీనివాసులు, సంఘ సభ్యులు, వివిధ గ్రామాల సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెలకపల్లి : భగీరథ మహర్షి లోకానికి అందించిన స్ఫూర్తితో ముందుకు సాగాలని ఎంపీటీసీ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను మండల సగర సంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భగీరథ మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకాశ గంగను తన కఠోర దీక్షతో మెప్పించి భూమికి తీసుకువచ్చిన మహర్షి భగీరథుడు అని ప్రతి వ్యక్తి మరొక వ్యక్తికి సహాయకారిగా ఉంటూ తాము నివసిస్తున్న ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల సగర సంఘం కమిటీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ ఆర్డీఓపై చర్యతీసుకోవాలి

- నిబంధనల ప్రకారం టీఏడీఏ చెల్లించాలన్నందుకు పోలీసుల బలప్రయోగం
- బాధ్యులైన అధికారులపై చర్య తీసుకోవాలి
- టీఎస్ యూటీఎఫ్ డిమాండ్

నవ తెలంగాణ - కందనూలు

ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీచార్జి చేయించడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డాక్టర్ యం.శ్రీధర్ శర్మ ప్రకటన విడుదల చేస్తూ పార్లమెంట్ ఎన్నికలు-2024 సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఒకే రకమైన రెమ్యూనరేషన్ ఇవ్వాలని, పీఓ, ఏపీఓకు రోజుకు రూ.600, ఓపీఓలకు రూ.400 రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం.61ని ఈ నెల 11న విడుదల చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారమే మెదక్ నియోజకవర్గం పరిధిలోని మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో పీఓ, ఏపీఓలకు రూ.3,150 చెల్లించగా, నారాయణఖేడ్‌లో రూ.2,400 మాత్రమే ఇచ్చారు. ఒకే పార్లమెంట్ నియోజకవర్గంలో రెమ్యూనరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, ఇతర ఉపాధ్యాయులపై ఆర్డీఓ ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేసి ఉపాధ్యాయులను గాయపరిచారు. నిబంధనలను పాటించకుండా, ప్రశ్నించిన ఉపాధ్యాయులపై దౌర్జన్యం చేసిన ఆర్డీఓ, పోలీసులపై చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

అదే విధంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో కూడా ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఒక్కో రకంగా రెమ్యునరేషన్ చెల్లించారని, పాల్గొన్న ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికేట్ ఇవ్వటంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, కలెక్టర్ ఎన్నిసార్లు ఆదేశించి నప్పటికీ పోలింగ్ స్టేషన్ల పరిధిలో వసతుల కల్పనలో క్షేత్రస్థాయి అధికారులు నిర్లక్ష్యం కనబరిచారని మహిళా సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వీటన్నింటిపైనా త్వరలోనే కలెక్టర్‌కి విన్నవిస్తామని వారు తెలిపారు. ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కె.శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యుల ఎ.చిన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి, జిల్లా కోశాధికారి జె.బాల్‌రాజు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు ఉన్నారు.

ఆర్టీసీ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్న డిపో మేనేజర్...?

- నిబంధనల పేరుతో ఇంక్రిమెంట్ కట్
- తీవ్రంగా నష్టపోతున్న కార్మికులు

నవతెలంగాణ - అచ్చంపేట



ఆర్టీసీ ఆదాయం కోసం కష్టపడి నిరంతరంగా కృషి చేస్తున్న కార్మికుల పట్ల అచ్చంపేట డిపో మేనేజర్ నిర్లక్ష్యంగా వహిస్తూ చిన్నచిన్న కారణాలకు. ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అచ్చంపేట డిపో పరిధిలో 115 మంది డ్రైవర్లు 150 మంది కండక్టర్లు విధులు నిర్వహిస్తున్నారు. కుటుంబంలో ఏర్పడిన అకాల పరిస్థితుల కారణంగా విధులకు హాజరు కాకపోతే.. సీట్ టు డీఎం అనే విధానం ద్వారా కార్మికులను ఇబ్బంది పెడుతున్నట్లు తెలుస్తుంది. కుటుంబ ఇబ్బందుల కారణంగా, వ్యక్తిగత అనారోగ్య కారణం వల్ల ఒకరోజు విధులకు హాజరు కాకపోతే.. తర్వాత రోజు విధులకు పోవాలని కార్మికులు వెళ్లినప్పటికీ డిపో మేనేజర్ కలవకుండా మరో రెండు రోజులు విధులకు హాజరు కాకుండా కల్పిస్తున్నారు. దీనివల్ల ఒక్కొక్క కార్మికుడు రోజుకు మూడు వేల రూపాయలు నష్టపోతున్నారు. ఇలాంటి పరిస్థితులను అచ్చంపేట డిపోలో ప్రతినెల 15 మంది కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. చాలామంది కార్మికులకు ఇంక్రిమెంట్ బ్యాక్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ మేనేజరు వచ్చిన తర్వాత దాదాపు 15 మంది కార్మికులు ఇంక్రిమెంట్ బ్యాక్ అయ్యారని సమాచారం. మహిళ కార్మికులను అని చూడకుండా కుటుంబ అవసరాలు, వ్యక్తిగత సమస్యలు చెప్పినప్పటికీ కనీసం కనికరం లేకుండా కనికరించడం లేదని పేరు చెప్పలేని కొందరు కార్మికులు ఆరోపిస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో కార్మి కులు ఇబ్బందులు పడుతున్నారు. కానీ సమస్యలు బయటకు చెప్పుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. గతంలో ఎంతోమంది డిపో మేనేజర్లు పనిచేశారు. కానీ ఈ డిపో మేనేజర్ కావాలని కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని కార్మికులు ఆరోపిస్తున్నారు.

ఆర్టీసీ బస్సు ఢీ..

- తల్లికొడుకులకు గాయాలు

నవతెలంగాణ - బిజినేపల్లి



ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీ కొట్టడంతో బైక్‌పై ఉన్న తల్లి రాత్లావత్ దేవి, కొడుకు సందీప్ నాయక్ స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని వెల్గొండ తాండకు చెందిన రాతావత్ దేవి, భర్త సక్రునాయక్ అనారోగ్యంతో బాధపడుతున్న కొడుకు సందీప్ నాయక్ మండల కేంద్రంలో ఆసుపత్రికి బైక్ పై ఎక్కించుకొని వస్తున్నారు. నాగర్‌కర్నూల్ నుంచి బిజినేపల్లి బస్టాండ్‌లోకి మలుపు తీసుకుంటున్న ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు బైక్‌ను ఢీకొట్టింది. బైక్‌పై రాత్రావత్ దేవికి కాలు విరగ్గా, సందీప్ నాయక్‌కు చెయ్యి విరిగింది. బైక్ నడుపుతున్న సక్రు నాయక్‌కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108కు సమాచారం ఇచ్చి చికిత్స కోసం నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మమిళ తిరుపతయ్య ఆకస్మితిగా గుండెపోటుకు గురై సోమవారం తమ ఓటు హక్కు వినియోగించుకొని అనంతరం వ్యవసాయ పొలంలో మరణించారు. విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ వారి నివాసానికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఎమ్మెల్యే, ఉప్పునుంతల గ్రామ కాంగ్రెస్ కమిటీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. రూ.80వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



అధిక సాంద్రతలో పత్తిసాగుపై అవగాహన

నవతెలంగాణ - బిజినేపల్లి

రాబోయ్యే వానాకాలం సీజన్లో అధిక సాంద్రతలో పత్తిసాగుపై వివిధ విత్తన సంస్థల ప్రతినిధులతో అవగాహన, పరస్పర చర్చ నిర్వహించినట్లు కేవీకే కో-ఆర్డినేటర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని పాలెంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ అధిక సాంద్రతలో పత్తిసాగులో ముఖ్యమైన యాజమాన్యం గురించి విపులంగా వివరించారు. సాగుకు సంబంధించిన అవరోదాలు, వాటికి పరిష్కారాల గురించి పరస్పరం విత్తన సంస్థల ప్రతినిధులతో చర్చించినట్లు పేర్కొన్నారు. వానాకాలంలో ఎక్కువ విస్తీర్ణంలో పత్తిసాగు చేపట్టే అవకాశం ఉన్నందున్న డిమాండ్‌కు తగినట్లుగా నాణ్యమైన విత్తనాలను సకాలంలో సరఫరా



చేయాలని సూచించారు. ప్రస్తుతం పత్తి విత్తనాలను న్యూమాటిక్ ప్లాంటర్ను ఉపయోగించి విత్తుకోవడం సులభతరమే కాకుండా లాభదాయకమని అన్నారు. వ్యవసాయం రంగంలో రోజు రోజుకు పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై క్షేత్రస్థాయిలో రైతులు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ ఓశైల, డాక్టర్ బి.రాజశేఖర్, విత్తన సంస్థల ప్రతినిధులు ఉన్నారు.

నాగర్‌కర్నూల్ లోక్ సభ ఎన్నికల్లో 69.46శాతం పోలింగ్ నమోదు

78 వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 307 పోలింగ్ కేంద్రాల్లో 2,73,863 ఓట్ల గాను 1,82,552 ఓట్లు నమోదు కాగా 66.66శాతం, 79 గద్వాల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 303 పోలింగ్ కేంద్రాల్లో 2,56,637 ఓట్ల గాను 1,92,300 ఓట్లు నమోదు కాగా 74.93శాతం, 80 అల్లం పూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 291 పోలింగ్ కేంద్రాల్లో 2,40,063 ఓట్ల గాను 1,77,780 ఓట్లు నమోదు కాగా 74.06శాతం, 81 నాగ ర్‌కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 264 పోలింగ్ కేంద్రాల్లో 2,36,094 ఓట్ల గాను 1,60,394 ఓట్లు నమోదు కాగా 67.94శాతం, 82 అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 339 పోలింగ్ కేంద్రాల్లో 2,47,729 ఓట్ల గాను 1,61,301 ఓట్లు నమోదు కాగా 65.11శాతం, 83 కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 271 పోలింగ్ కేంద్రాల్లో 2,44,405 ఓట్ల గాను 1,77,226 ఓట్లు నమోదు కాగా 72.51శాతం, 85 కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 282 పోలింగ్ కేంద్రాల్లో 2,39,463 ఓట్ల గాను 1,55, 917 ఓట్లు నమోదు కాగా 65.11శాతం నమోదయ్యాయి.

12 నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని మొత్తం 2057 పోలింగ్ కేంద్రాల్లో 17,38,254 మంది ఓట్ల గాను 12,07,469 మంది ఓట్లు నమో దు కాగా 69.46శాతం పోలింగ్ నమోదయ్యాయి.

కార్పొరేట్ కళాశాలలో ప్రవేశానికి..

దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా యందు 2024 -25 విద్యా సంవత్సరానికి గాను కార్పొరేట్ ఇంటర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి శ్వేతా ప్రియదర్శిని ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ/ ఎస్టీ/ ఒబీసీ/ బీసీ /మైనారిటీ/ దివ్యాంగుల విద్యార్థులు పదవ తరగతిలో 7జీపీఏకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు కమిషనర్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ, హైదరాబాద్ ఈ నెల 15 వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో WWW.epass.cgg.gov.in వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉపాధ్యాయులపై .. లాఠీచార్జ్ అమానుషం : పీఆర్టీయూ

నారాయణపేటటౌన్ : కేంద్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జీవో నెంబర్ 596 తేదీ 11 మే 2024 ప్రకారం.. ఎన్నికల విధులు నిర్వహించిన ఉద్యోగులకు రావలసిన రెమ్యునరేషన్ అడిగిన ఉద్యోగుల పై సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ లో లాఠీచార్జ్ చేయడం సరైనది కాదని పీఆర్‌టీయూ టీఎస్ నారాయణపేట జిల్లా శాఖ మంగళవారం ఒక ప్రకటన లో తీవ్రంగా ఖండించింది. లాఠీ ఛార్జ్ చేసిన అధికారులు, పోలీసులపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు పి. నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. జనార్దన్ రెడ్డి, గౌ.అధ్యక్షులు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. ఉదయం నుంచి ఉద్యోగులకు రావలసిన రెమ్యునరేషన్ ఉత్తర్వులకు అనుగుణంగా చెల్లించకుండా జిల్లా కో విధంగా చెల్లించాలని ప్రాతినిథ్యం చేసిన పట్టించుకోకుండా అడిగిన వారిని అమానుషంగా లాఠీచార్జ్ చేయడం సరైనది కాదని, అందుకు కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని పీఆర్‌టీయూ టీఎస్ నారాయణ పేట జిల్లా అధ్యక్షుడు పి. నర్సింహా రెడ్డి కోరారు. ఎన్నో వ్యయ ప్రయాసాలకు గురయై సజావుగా ఎన్నికలు నిర్వహించిన సిబ్బంది పై ఇలా చేయడం సరైంది కాదని, అదేవిధంగా చాలా జిల్లా లో సిబ్బంది కి బస్సు లు సకాలంలో ఏర్పాటు చేయకపోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు.

నిందితుడికి పదేళ్ల జైలు..

- రూ. పదివేల జరిమాన



నారాయణపేటటౌన్ : వ్యక్తి మృతికి కారణమైన నిందితునికి పది సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ తీర్పు ఇచ్చారు. వివరాల్లోకి వెళితే.. బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేది: 27.02.2019 రోజు మేకల లక్ష్మి భర్త మేకల హనుమంతు, వయస్సు 35 సం.గౌతమ్ నగర్, ఫిలింనగర్, హైదరాబాద్ లో నివాసం. నా భర్త హనుమంతు 27 ఫిబ్రవరి 2019 రోజు ఛాతిలో నొప్పి వస్తుందని అన్నాడు. వెంటనే నా భర్త మేకల హనుమంతు ని దగ్గర్లోని అపోలో హాస్పిటల్స్ కు తీసుకువెళ్లినాను. ఆసుపత్రిలో వెంటనే చికిత్స చేస్తున్న డాక్టర్లు అప్పటికే నా భర్త మరణించాడని తెలిపారు. నా భర్త మరణించిన వార్త బంధువులకు తెలియగా వెంటనే వారు అపోలో హాస్పిటల్ కి వచ్చారు. వాళ్ళు చెప్పిన విషయం ఏంటంటే తేదీ 26 ఫిబ్రవరి 2019 రోజు నా భర్త హనుమంతు , మా బంధువులు అందరూ కలిసి కాశి అనే మా బంధువు లింగంపల్లి, నారాయణపేట జాతరలో విందు ఇవ్వగా అందరూ కలిసి వెళ్లారు. అక్కడ సాయంత్రం 8 గంటలకు అందరూ మద్యం సేవించి ఉన్న సమయంలో నా భర్తను మర్ల శీను తండ్రి లక్ష్మయ్య వయస్సు(40) అనే వ్యక్తి మాకు కొంత డబ్బులు ఇవ్వవలసి ఉండగా అతని అడగగా మాటమాట పెరిగి మర్ల శీను నా భర్తని మూడుసార్లు ఛాతి పై గట్టిగా కొట్టగా నా భర్త అదే రోజు రాత్రి 11:45 గంటలకు తమ ఇంటికి చేరుకున్నాడు. అప్పటి నుంచి నా భర్త ఛాతిలో నొప్పిగా ఉందని నాతో చెప్పాడు. మరుసటి రోజు ఉదయం మళ్లీ ఛాతిలో నొప్పి వస్తుందని చెప్పడంతో వెంటనే అపోలో హాస్పిటల్స్‌కి తీసుకువెళ్లగా అప్పటికే నా భర్త చనిపోయాడని డాక్టర్లు తెలిపారు. నా భర్త మరణానికి కారణమైన మర్ల శీను పై చట్టరీత్య చర్య తీసుకోవాలనే ఫిర్యాదుపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఆ సంఘటన నారాయణపేట పరిధిలో జరిగినందున ఇట్టి కేసును నారాయణపేటకు పంపగా అప్పటి నారాయణపేట ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేశారు. అప్పటి సీఐ సంపత్ కుమార్ కేసు పరిశోధన చేసి చార్జ్‌షీట్ నమోదు చేయగా ప్రస్తుత ఎస్ఐ వెంకటేశ్వర్లు, సీఐ శివ శంకర్ ఆదేశాల మేరకు .. మురళీకృష్ణ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప లు కోర్టులో వాదనలు వినిపించగా ఏఎస్ఐ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ బాలకృష్ణ, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ విజయ్ కుమార్, అబ్దుల్, హెచ్జి ఎండీ. మీర్జా సాక్షులకు సుమన్సు సర్వ్ చేసి సాక్షులను బ్రీఫింగ్ చేసి కోర్టులో ప్రవేశపెట్టగా మంగళవారం నేరస్తుడైన మర్ల శీను పై నేరం రుజువైనందున జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ శిక్ష ఖరారు చేసినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఈ కేసులో నేరస్తునికి శిక్ష పడటంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఆకుల బాలప్ప, అదనపు పీపీ మురళీకృష్ణ, కోర్టు డ్యూటీ అధికారులను ఎస్పీ అభినందించారు. త్వరలో వారికి రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ఓటుహక్కు వినియోగించుకున్న

దశాబ్ది వృద్ధురాలు



అలంపూర్ : రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నాగర్ కర్నూల్ పార్లమెంటుకు నిర్వహించిన ఎన్నికల్లో శతాధిక వృద్ధురాలురాములమ్మ వినియోగించుకున్నారు. అలంపూర్ మండలంలోని బుక్కాపురం గ్రామానికి చెందిన రాములమ్మకు వందేళ్ల పూర్తి చేసుకుంది. ఈ ఎన్నికల్లో కూడా తన ఓటుహక్కు వినియోగించుకొని యువతకు ఆదర్శంగా నిలిచింది. బ్రిటీష్ కాలంలో పుట్టి పెరిగిన ఆమె స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నట్లు తెలిపారు.

ఈ నెల 22 , 23తేదీల్లో ..

ఆంజనేయస్వామి జాతరోత్సవాలు

- కరపత్రాల విడుదల



ఊట్కూర్ : మండల కేంద్రంలోని ఎల్బీనగర్ లో 22 23 న పడమటి అంజనేయ స్వామి జాతరోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ వై నారాయణ రెడ్డి , మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్ , కృష్ణయ్య గౌడ్ , మేస్త్రి నాగేష్ , పిచ్చి గుంట్ల లక్ష్మణ్ , వెంకటప్ప , చిన్న హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రోథోత్సవం

క్రిష్ణా : మండలంలోని మురహరిదొడ్డి గ్రామ దేవత మారెమ్మతల్లి జాతరను మంగళవారం ఆలయ నిర్వహకులు, గ్రామస్తులు ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించి, రథోత్సవంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కొత్తకోట సిద్ధార్థ రెడ్డి, మండల నాయకులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : మంత్రి

- టేబుల్ టెన్నిస్, బాస్కెట్ బాల్ గేమ్స్‌లలో విద్యార్థులను ఉత్సాహపరచిన మంత్రి జూపల్లి

కొల్లాపూర్ : విద్యార్థులు చదువుతోపాటు వ్యాయామం, ఆటపాటలు కూడా ఎంతో ముఖ్యమని ప్రతిరోజు ఉదయాన్నే లేవడం వల్ల మానసికోల్లాసం పెంపొందించుకోవచ్చని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ , టూరిజం సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం కొల్లాపూర్ పట్టణంలోని స్థానిక మినీ స్టేడియంలో రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో విద్యార్థులతో కలిసి వివిధ గేమ్‌లలో పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ముందుగా విద్యార్థు లతో కలిసి వ్యాయామం చేశారు. టేబుల్ టెన్నిస్,బాస్కెట్ బాల్,వాలీబాల్,గేమ్స్ ఆడుతున్న విద్యార్థు లతో కలిసి మమేకమయ్యారు. వీటితో పాటు స్విమ్మింగ్ కూడా ముఖ్యమని త్వరలోనే పెండింగ్‌లో ఉన్న స్విమ్మింగ్ పూల్ పనులను పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. రత్నగిరి ఫౌండేషన్ చైర్మన్ జగన్మోహన్ రావు మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారం ఎంత ముఖ్యమో ప్రతి మనిషికి వ్యాయా మం అంత ముఖ్యమని అన్నారు. వ్యాయామం చేయడం వల్ల మన మెదడు చురుకుగా ఉంటుందని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సమ్మర్ క్యాంప్‌కు ఇంతమంది చిన్నారులు రావడం సంతోషమని మరిన్ని కార్యక్రమాలను రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ మగ్బూల్, నాగరాజు, ఉమాపతి, రవి, సురేష్ వారితో పాటు ప్రస్తుతచ, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యేకు జాతరమహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

క్రిష్ణా : మండలంలోని ఆలంపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా జరిగే ఊరు మారెమ్మ దేవి జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంగళవారం గ్రామస్తులు అందజేశారు. గ్రామస్తులందరూ కలిసికట్టుగా సంవత్సరానికి ఒకసారి శ్రద్ధ భక్తితో చేసే ఊరు మారెమ్మ జాతరకు ఎమ్మెల్యే దంపతుల సమేతంగా హాజరై అమ్మవారి దీవెనలు పొందాలని గ్రామస్తులు కోరారు, ఈ సందర్భంగా ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదం ఉంటుందని సాయంత్రం 6 గంటలకు రథోత్సవ కార్యక్రమం ఉంటుందని రాత్రి పది గంటలకు గ్రామస్తులతో సామాజిక నాటక ప్రదర్శన ఉంటుందని తెలిపారు, సానుకూలంగా స్పందించిన స్థానిక ఎమ్మెల్యే వాకటి శ్రీహరి తప్పకుండా హాజరవుతానని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కావలి శంకరప్ప, కే మారెప్ప, సి శివరాజ్, బి గౌరప్ప, బి సకిరప్ప, అంబ్రిష్, మహేష్ ఉన్నారు.



పార్లమెంట్ ఎన్నికలలో..

కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

- పట్టణ అధ్యక్షుడు ఎండీ సలీం



నారాయణపేటటౌన్ : మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకే మెజారిటీ ఓట్లు వేశారని ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపొందడం ఖాయం అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్సిపల్ కౌన్సిలర్ ఎండీ సలీం మంగళవారం ఒక ప్రకటనలో ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేసిన పలు సంక్షేమ పథకాలు, నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు మంజూరు చేయడంతో పాటు ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి, కుంభం శివకుమార్ రెడ్డిల సారథ్యంలో నియోజకవర్గం అభివృద్ధి సాధిస్తుదనే నమ్మకంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీని మరోసారి గెలిపించబోతున్నారన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేసిన నాయకులకు, పార్టీ కార్యకర్తలకు, ఓటర్లుకు ధన్యవాదములు తెలిపారు.



అన్వర్‌కు ఘన సన్మానం

మరికల్ : మండల కేంద్రానికి చెందిన బాడీ బిల్డర్ మహమ్మద్ అన్వర్ బాడీబిల్డర్ గా సర్టిఫికెట్ సాధించడంతో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బెళగొంది వీరన్న, మరికల్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు కాటేకొండ ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ట్రైసన్ రఘు, శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణ, సీమ శివ కుమార్, మహేందర్, అంజి, కన్నా, రాజశేఖర్, అశోక్, రఘుపతి రెడ్డి, టింకు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగీరథ మహర్షి జయంతి



నారాయణపేటటౌన్ : మహర్షి భగీరథ జయంతిని పురస్కరిం చుకొని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో మంగళవారం జిల్లా కేంద్రం లోని బీసీ అభివృద్ధి కార్యాలయంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా బీసీ అభి వృద్ధి జిల్లా అధికారి కృష్ణ మాచారి భగీరథ చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతీ ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహర్షి భగీరథ జీవిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి సుదర్శన్, కార్యాలయ సిబ్బంది ముస్తఫా, నరేష్, శివ, అజాయి, రాము, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుమున్సిపాలిటీలో 67శాతం పోలింగ్



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికలలో పట్టణంలో మొత్తం 11 కేంద్రాలు ఏర్పాటు చేశారు.ఈ కేంద్రాలలో మొత్తం 67శాతం పోలింగ్ నమోదైనట్లు కమిషనర్ నాగరాజు తెలిపారు. పోలింగ్ బూత్‌ల వారీగా నమోదైన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పోలింగ్ బూత్ నెంబర్ 207 ఖానాపురం మొత్తం ఓటర్లు 1263, పోలైన ఓటర్లు 908, 70శాతం పోలింగ్ బూత్ నెంబర్ 208 మొత్తం ఓటర్లు 1271, పోలైన ఓట్లు 895,71శాతం, పోలింగ్ బూత్ నెంబర్ 209 మొత్తం ఓటర్లు 947 ,పోలైన ఓట్లు 641, 71శాతం ,పోలింగ్ బూత్ నెంబర్ 210 మొత్తం ఓటర్లు 720 పోలైన ఓట్లు 464 ,67.68 శాతం , పోలింగ్ బూత్ నెంబర్ 211 మొత్తం ఓటర్లు 781, పోలైన ఓట్లు 494, 64.44శాతం, పోలింగ్ బూత్ నెంబర్ 212 మొత్తం ఓటర్లు 704 పోలైన ఓట్లు 466, 63.25% ,పోలింగ్ బూత్ నెంబర్ 213, మొత్తం ఓటర్లు 1038, పోలైన ఓట్లు 659, 66.19శాతం ,పోలింగ్ బూత్ నెంబర్ 214 , మొత్తం ఓటర్లు 801 ,పోలైన ఓట్లు 483 63.48శాతం ,పోలింగ్ బూత్ నెంబర్ 215 మొత్తం ఓటర్లు 1073 ,పోలైన ఓట్లు 687, 60.29శాతం పోలింగ్ బూత్ నెంబర్ 216 మొత్తం ఓటర్లు 659 ,పోలైన ఓట్లు 405, 64.0% ,పోలింగ్ బూత్ నెంబర్ 217మొత్తం ఓటర్లు 898, పోలైన ఓట్లు 633, 60.40శాతం మొత్తం 11 కేంద్రాలలో 71.38శాతం ఓట్లు నమోదు అయినవి. ఇటి కేంద్రాలలో హెల్ప్ డెక్సులను ఏర్పాటు చేశారు. వృద్ధులకు సహాయకులుగా మునిసిపల్స్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాలలో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రంలో ఒక పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండల కేంద్రంలో గత రెండు, మూడు ఏళ్ల సంవత్సరాల క్రితం ధరూరు పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్న గుర్తు తెలియని వ్యక్తి మంగళవారం ఆకస్మికంగా మృతి చెందాడు. గుర్తు తెలియని మగ మనిషి (46). దరూర్ బస్టాండ్ నుంచి 108 అంబులెన్సు వారు 9:00 గద్వాల హాస్పిటల్ కు తీసుకు వస్తుండగా మార్గ మధ్యలో చనిపోయాడు . ఈ చనిపోయిన వ్యక్తిని గుర్తుపట్టినట్లయితే అంబులెన్సు వారి పేరు శేఖర్ సెల్ 8712615805. శవం మార్చురీ రూమ్‌లో పెట్టినట్లు గద్వాల డాక్టర్లు తెలిపారు.



లైన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

ఊట్కూర్ : లయన్ క్లబ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని నూతన అధ్యక్షుడు వంశి రెడ్డితెలిపారు. లయన్ క్లబ్ నూతన అధ్యక్షులుగా వంశీ రెడ్డి , ఉపాధ్యక్షులుగా విజయసింహారెడ్డి , ప్రధాన కార్యదర్శిగా వసంత కుమార్, కోశాధికారిగా నరసింహా రాజు ఎన్నుకోవడం జరిగింది. నూతన గా ఎన్నికైన వారికి ఘనంగా శాలువాలతో సన్మానించారు.

